భార్యని అనుక్షణం అనుమానించిన అతను పరాయి మగాడితో భార్యను చూసి మారిపోయాడెందుకని?

ఎస్. మోహన హరి కథ

# మండుటెండల్లో మల్లెపువ్వు

సీతాపతి కళ్ళు వాళ్ళిద్దరిని గమనిస్తున్నాయి.

హఠాత్‌గా గాయత్రి చెయ్యిపట్టి ఒక్క ఉదుటున దగ్గరకు లాక్కుంటున్నాడు--రామూర్తి.

గాయత్రి...తన భార్య...తన అర్ధాంగి...తన సహధర్మచారిణి!!!

ఇప్పుడు...ఇప్పుడు...అలాగే చేస్తోంది...అందరిలాగే!!!

సీతాపతి గుండెల్లో చెలరేగిన మంటలు కళ్ళల్లో చిమ్ముతున్నాయి

అతని మనసు కాలనాగులా బుసకొట్టింది.

బాణీలోని నూనెలా అతని ఒంట్లోని రక్తం సలసల మరిగిపోయింది.

ఎన్నో ఏళ్ళ నుంచి అనుమానం అతన్తో సహవాసం చేస్తోంది.

రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ మాదిరిగా పెరిగిపోతోంది.

పారనాయిడ్ సైక్రోసిస్ వ్యాధి!!!

వర్తమానాన్ని పక్కకి నెట్టేసి గతం అతని కళ్ళముందు కదులుతుంటే అంతర్ముఖుడై ఆలోచనా స్రవంతిలో మునకలు వేయసాగాడు...

అప్పుడు తనకి ఆరేళ్ళు. బాప ఆఫీసుకెళ్ళాక అక్క నీట్‌గా తయారయ్యేది. ఒంటికి అత్తరు పూసుకునేది. జాజిపూలు జడనిండా తురుముకునేది. టిఫిన్ నిండా బిర్యానీ, రెండు కిళ్ళీలు పట్టుకుని తనని వెంటబెట్టుకుని బయల్దేరేది.

పంటపొలాలకి ఆవలివైపు రెండు పెద్ద బండరాళ్ళ మధ్యనున్న చింతచెట్టు కిందికి



తీసుకెళ్ళేది.

అక్కడ కనిపించాడు తనకి —నారాయణ!!

"ఇంత ఆలస్యమైందేంటే?". అతని కంఠంలో అధికారం ద్యోతకమయ్యేది.

బదులుగా అక్క కిలకిలా నవ్వేది.

తనని చింతచెట్టు కింద ఆడుకోమని చెప్పి ఇద్దరు బండరాళ్ళచాటున వెళ్ళిపోయే వారు.

వాళ్ళ వ్యవహారం తను నక్కినక్కి చూసేవాడు.

ఆ బండరాళ్ళ మధ్యన...చింతచెట్టు వల్లని నీడలో...నేలని మంచం చేసుకుని, పచ్చగడ్డిని పరుపుచేసుకుని ఆ పచ్చగడ్డి పరుపుపైన అక్కపువ్వులు పోసేది.

తను గంధం పూచుకుని అతని మెడ నిండా పూసేది.

అతను అక్కమీదవాలి ఒక్కటే అల్లరి చేస్తుంటే అదేమిటో తనకి అర్థం కాకపోయేది.

వప్పున అతని పెదాలను చప్పరించేది అక్క. అతనూ అంతకంటే ఎక్కువగా కసికసిగా అక్కపెదవులను అందుకుని చప్పరించేవాడు.

అదేమిటో ఇద్దరూ కలబడుకుంటున్నట్లుగా ఆ పచ్చగడ్డిలో దొర్లేవాళ్ళు. అప్పుడతని వీపుపైన అక్కచేతులేసి నొక్కేది.

అక్క బట్టలు విప్పదీసేసింది. అతను కూడా బట్టలు మొత్తం విప్పదీసాడు.

''ఛీ!ఇదేంటి. వీళ్ళిద్దరు పిచ్చోళ్ళమాదిరిగా చేస్తున్నారు?'' అనుకునేవాడు.

''అక్కా! ఆకలేస్తుందే. ఇంటికి పోదాం' అంటే ''ఒరేయ్ అక్కడే ఉండు. ఇటురాకు'' అనేదిగానీ సాయంత్రం వరకు తన గురించి పట్టించుకునేది కాదు.

బావ ఇంటికొచ్చేసరికి అక్కమంచం మీద పడుకునేది. కడుపునెప్పి అంటూ మూలిగేది.

అక్కంటే బావకి ఎనలేని ప్రేమ. ఆత్రంగా తనకు తోచిన గృహవైద్యం చేయబోతే ఈసడించుకునేది.

''ఎంతసేపూ ఆఫీసు పనేగాని మీకో భార్య ఉందని గుర్తుందా? అసలింత ఆలస్యంగా రావటానిక్కారణం అక్కడ ఎవతో దొరికింది. దాని దగ్గరకే పోండి'' అనేది. కావాలని తగాదా పెట్టుకునేది. బావని దగ్గరకు రానివ్వకపోయేది.

అదిగో ఆసంఘటనే సీతాపతికి అనుమానం అంటగట్టింది.

ఆడవాళ్ళందరూ ఇలాగేనేమో అన్న చిరుసందేహపు మొలక అతని మస్తిష్కంలో మొలకెత్తింది.

దానికితోడు మరో సంఘటన

అప్పుడు తనకి ఇరవైయేళ్ళు.

ఎదురింటి సరోజ తనవైపు అదోలా చూసేది. తనకంటే పెద్దది. ఇద్దరు పిల్లల తల్లి, కానీ ఆ కవ్వించే కళ్ళు, సన్నటి పెదవులు, లేత తమలపాకుల్లాంటి చెక్కిళ్ళు హిమగిరి శిఖల్లాంటి ఆమె కుచద్వయం, వాటి మధ్యలో నున్నని లోయ, ఆలోయలో తళుకు తళుకుమనే గోల్డ్ చెయిన్.

ఆమె గుమ్మంలో నిల్చోని

''సీతాపతీ, ఓసారి ఇలారా'' అని కొంటెచూపులతో చూస్తుంటే ఆమె అందం తనని ఆహ్వానించినట్లయింది.

అప్రయత్నంగా ఆమె ఇంట్లోకి అడుగెట్టాడు...

ఆమె జాకెట్ విప్పేసింది!!

అలాంటి వాతావరణంలో మనసు తప్పు చేయమని తొందరపెట్టడం సహజమేనేమో! తనలోని విచక్షణా జ్ఞానం పూర్తిగా నశించిపోయింది.

తొలి స్పర్శ!!!

అస్పృశ్యకి ఒక్కసారి కంపించిపోయాయి యావత్ శరీరభాగాలు. దేహంలోని ఆర్టరీస్, వెయిన్స్ చిట్లిపోతున్నట్లు ఫీలయ్యాడు.

ఒంట్లోని వేడికి, రాపిడికి అణువణువులోని కోవెలెన్స్ బేండ్‌లో ఫ్రీ ఎలక్ట్రాన్స్ ఔటర్ ఆర్బిట్‌దాటి విద్యుత్తు జనిస్తోంది.

ఆ విద్యుత్తు కోరికను రెచ్చగొడుతుంటే తన్నుతాను సంబాళించుకోలేకపోయాడు.

అతని చేతులు ఆమె పాలిండ్లని ఒడిసి పట్టుకున్నాయి.

ఆమె కూడా అతన్ని తన కౌగిల్లోకి లాక్కొని, హత్తుకుని సుఖపారవశ్యం పొందుతూంది—మత్తుమత్తుగా.

నిజానికి సరోజ పలకమారిన జాంపండులా ముద్దుగా, బొద్దుగా ఉంటుంది.

స్త్రీకి ఉండాల్సిన అన్ని వొంపులు, వయ్యారాలు పుష్కలంగా ఉన్నాయామెలో. అంతటి అందాలరాశి ముందు ఎంతటి కొత్తవాడైనా భయస్థుడైనా, మోహంలో పడ్డం పెద్ద ఆశ్చర్యమేమీ లేదు.

కానీ నీరు బాగా కాలిన ఇనుముపైన పడితే బుసబుస పొంగి ఆవిరై స్వరూపమే లేకుండా పోయి నశించినట్లు తనూ అట్లాగే అయ్యాడు.

తన అవసరం తీరాక సరోజ మరో కుర్రాడిని పట్టుకుంది.

అప్పుడు...అప్పుడు...రెండోసారి స్త్రీ మీద దురభిప్రాయంపడి 'థూ' అని చీదరించుకున్నాడు.

మూడోసారి—

తను కాలేజీలో చేరినప్పుడు శ్రీలతతో పరిచయమేర్పడింది.

ఆ దేముడు ఒక్కో స్త్రీకి ఒక్కో ప్రత్యేకతతో సృష్టిస్తాడేమో!!

శ్రీలత అందమంతా ఎక్కడుందంటే —ఆమె నడుము వొంపులో.

కరెక్ట్! ఆమె నడుము వొంపు చూడముచ్చటగా ఉంటుంది. ఆ నడుము మీద ఒక్కసారైనా చెయ్యేసి నిమిరాలనిపిస్తుంది.

శ్రీలతది క్లోజ్‌గా మూవ్ అయ్యే



## లవ్

"ఆంటీ నీకో విష్యం చెప్పనా?..."

"వూ..."

'నే పెళ్ళయిన వ్యక్తిని 'లవ్' చేస్తున్న వాళ్ళవిడ ఏమైన అంటోందా?'

'ఏమిటే అనేది? నువ్వంటే అతనికి ప్రేమేనా?'

'చచ్చేంత!'

అయితే డైవోర్స్ యివ్వమను... లేపోతే ఛస్తానను... తప్పక ఒప్పుకుంటాడు.

'అలాగే' అంటూ తుర్రుమని అంకుల్ గదిలోకి దూరి ధడ్‌మని తలుపేసింది శాంతి...

ధడేల్‌మని పడిపోయింది ఆ ఆంటీ!

—మిస్ సమిత (వెల్లూరు)

స్వభావం! తనెక్కడికి రమ్మంటే అక్కడికి నిస్సంకోచంగా వచ్చేది.

కొత్త రుచి, క్వాలిటీ కోసం అలవాటైన ప్రాణం—కొట్టుకుంటోంది.

ఆ సాయంత్రం—ఆమె ఇంట్లో అడుగు పెట్టిన తనకు ఆమె అవతారం దిమ్మెరపోయేలా చేసింది.

ట్రాన్స్‌పరెంట్ నైటీలో మొనాలిసాలా మెరిసిపోతోంది.

ఎర్రటి ముఖం. నల్లని జుట్టు.

కళ్ళార్పకుండా ఆమెని చూస్తుడిపోయాడు తను.

మగరాయుడిలాంటి శ్రీలత తన చూపులకు తట్టుకోలేక సిగ్గుతో ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి. ఎదపొంగులు స్పష్టంగా అవుపిస్తున్నాయి.

మలి అనుభవం, పూర్తిగా దారి తెలీని అనుభవం.

కుచకలశాలు మధురంగా, నిండుగా, బలంగా, వెచ్చగా తగులుతుంటే తను ఆమె కనురెప్పలపైన, తీర్చిదిద్దినట్లున్న అధరాల వొంపులపైన ముద్దెట్టుకున్నాడు.

ఆమె నగ్న సౌందర్యాన్ని చూసాడు.

పొందికగా అమరిన ఆమె ఫిగర్ లోతుల్ని ఛేదిస్తూ అన్ని యాంగిల్స్‌లలో చూసాడు.

ఆమె నునుపైన తొడల నిగనిగలు చూసాడు.

ఆమె తన ఒడిలో బాపూ బొమ్మలా ఒదిగిపోయిన సందర్భాలెన్నో!!

అంతా జరిగాక—

''నిన్ను పెళ్ళిచేసుకుంటే ఇహ బాగుపడినట్టే!''

ఆమె ఎగతాళిగా ఎత్తిపొడుస్తుంటే తన నోరు కట్టుబడిపోయింది.

మోడ్రన్ సొసైటీలో ఆడాళ్ళ శీల పదానికి అర్థంలేదని ఇంకోసారి ''ఫ్రూఫ్'' కొట్టాడు.

ఆవే—ఆ సంఘటనలే—అతనిలో ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ మొదలైంది.

వివాహిత—బుసకొట్టే కోడ్రతాచులాంటి తన యవ్వనాన్ని జార్రుకుని మరొకడిని ఎంచుకుంది. ఎందుకూ? తనలోని లోపమా?

అవివాహిత—తన సర్వస్వాన్ని అర్పించింది. కానీ,

''నిన్ను పెళ్ళిచేసుకుంటే ఇహబాగుపడినట్లే!'' అన్నదంటే దానికర్థం ఏమిటో? తన భీదరికమా? లేక తనలో తనకు తెలీని అసమర్థతవా?

అది తేల్చుకోవాలనే అమ్మాయిలతో సంబంధం ఏర్పర్చుకున్నాడు. వాళ్ళలో ఎవ్వరూ పెళ్ళిచేసుకోమని ప్రాధేయపడలేదే? ఎందుకూ??

పెళ్ళికి ముందు పరాయివాడికి లొంగిపోయేవాళ్ళు పెళ్ళయ్యాక లొంగిపోరని నమ్మకమేమిటీ?!

సీతాపతిలో ముఖ్యంగా అతని మెదడులో అనుమానం 'సెరిబ్రల్ థ్రోంబోసిస్'లా అంచెలంచెలుగా పెరుగుతూ వచ్చింది.

అలాంటి డిప్రెషన్ మైండ్‌తో...

ఆ రోజు—సీతాపతి ఆఫీసుపని త్వరగా ముగించుకుని ఆదరాబాదరా ఇంటికి చేరుకున్నాడు.

ఇంటికి తాళంవేసి ఉంది.

ఒంటరిగా ఎక్కడికి వెళ్ళింది? స్నేహితులు ఎవ్వరూలేరే!?

తను కూడా...

బహుశా...బహుశా...కాబోలు...కాబోయి!!

ఏమో? తానొక అందగత్తె. చక్కటి పర్సనాలిటీ ఉందనుకునే రకం తనది. ఎవడో రవ్వంత పొగిడితే ఐస్ ముక్కలా కరిగిపోయి ఉంటుంది.

గేటు తెరుచుకుని వస్తున్న గాయత్రిని చూసి అతని కోసం తారా స్థాయికి చేరుకుంది.

"ఎక్కడికెళ్ళావ్?"

"కడుపులో నెప్పిగా ఉంటే డాక్టర్ దగ్గరకు వెళ్ళానండి" తాళం తీస్తూ అంది.

"చూడూ! నన్ను మోసం చెయ్యాలని ప్రయత్నించబోకు. నాకంతా తెలుసు" ఆమె చెయ్యందుకుని గబగబా ఇంట్లోకి లాక్కెళ్ళాడు.

"నీ చింపిరి జుట్టు, అలసిన ముఖం, నలిగిన చీర, నువ్వుచేసిన నిర్వాకాన్ని బైటపెడుతున్నాయ్....మధ్యలో మాట్లాడకు...ఎందుకిలా చేస్తున్నావ్? నేనేం తప్పుచేసాను?"

"పోనీ, నాలో ఏదైనా లోపం ఉందా? చెప్పు నాకు నిజం చెప్పాలి. నిజం తేలేవరకు నేను మనిషిని కాలేను"

సీతాపతి సిగరెట్ అంటించాడు.

గాయత్రి కడుపులో మెలిపెట్టినట్టు తిరుగుతున్న బాధ కన్నీళ్ళ రూపంలో రాండానికి సిద్ధంగా ఉన్నాయి. చీర కొంగుని నోట్లో దోపుకుని గుండెలోని దుఃఖం పొంగిపొంగి వరకు వచ్చేదాన్ని ఆపాలని ప్రయత్నిస్తోంది.

అవమానంతో ఆమె ఒళ్ళు మండిపోతోంది.

"ఎవడువాడు?"

భర్తవేసే ప్రశ్నకి మరింత కుమిలిపోయిందామె. సూటిగా అతని కళ్ళల్లోకి

# నోటి దురుసు



పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్‌గారికి టెర్రరిజంతోపాటు తన మంత్రివర్గం నోటిదురుసుతనం కూడా పెద్ద తలనొప్పిగా తయారైందట! ఈ మధ్యన ఓ మంత్రిగారి గదినుంచి ఓ మహిళా ఆఫీసర్ కోపంగా తిట్టుకుంటూ వచ్చిందట! ఆమె భర్త మిలటరీ ఆఫీసర్ కావడంతో మిలటరీ హెడ్ క్వార్టర్స్‌నుంచి మంత్రిగారికి ఓ వార్నింగ్ రావడంతో ఆయన రాజీనామా చెయ్యవలసిన పరిస్థితి వచ్చిందట! అలాగే మరొకమంత్రిగారు కూడా ఓ మహిళా ఉద్యోగినితో అసభ్యంగా ప్రవర్తించడంతో బియాంత్‌సింగ్‌గారే రంగంలోకి దిగి మంత్రులకు హితబోధ చేయవలసి వస్తోందట!

బాపిరాజ్

చూపింది.

అంటే ఫెళ్ళుమని ఉరిమిన శబ్దం.

ఆమె చెంపమీద ఐదేళ్ళముద్ర అలాగే నిలిచిపోయింది. కనుకొలకుల నుంచి జడివానలా కారాయి కన్నీళ్ళు.

అతను కొట్టింది తనని కాదు. తన మనసుని.

''కమాన్. వాడెవడో చెప్పు క్విక్''

చెయ్యి మీద భగ్గుమని తేలుకుట్టినట్టు మంట పుట్టింది. ఆ బాధ భరించలేక గాయత్రి నిలువెల్లా కంపించిపోయింది.

కుశంకలతో చిత్ర హింసలు పెడ్తున్న అతన్ని చూస్తుంటే మునిసిపాలిటీ రోడ్డులో కంకరరాయిలా ఆమెలోని ప్రేమానురాగాలు పిండిపిండి అయిపోతున్నాయి.

మరోసారి అతని చేతిలోని సిగరెట్ తన దగ్గరకు వస్తుంటే—

''మీకు దణ్ణం పెడ్తానండీ. నేను నిజం చెబుతున్నాను. మీరుతప్ప మరే పరాయి మగాడి స్పర్శ తగలలేదండీ..నన్ను నమ్మండి '' అంది.

''షిట్.' తప్పుచేసిన వాళ్ళు అంత త్వరగా ఒప్పుకుంటారని నేన్నమ్మను.

''చూడూ, ఇంకెప్పుడూ గడపదాటి బయటకు వెళ్ళావో అప్పుడు నీగొంతు పిసికి పారేస్తాను. గుర్తుంచుకో''

సీతాపతి తాగటం మొదలెట్టాడు.

నిషాలో అవే ప్రశ్నలూ—అవే వేధింపులు

పొద్దున్న లేచాక—

''సారీ, గాయత్రీ! నామైండ్ ఎందుకిలా అయిపోయిందో తెలీటంలేదు'' అంటూ దగ్గరకు తీసుకుని ముద్దుల వర్షం కురిపిస్తాడు.

మళ్ళీ రాత్రికి మామూలే.

గుద్దుల వర్షం.

మరోవైపు గాయత్రి అంతరంగమధనతో వలిగినలిగి మానసికంగా ఎంతో అలసిపోయింది. ఎవరితో చెప్పకోలేని మనో సంఘర్షణలో ఆమెకు ఆమె మనస్సే తోడయింది.

భర్తచేసే మెంటల్ టార్చర్ ఆమెని జీవితంలో ఒంటరిదానిగా చేసాయి. ఆ ఒంటరితనపు ఫీలింగ్ కటకటాల వెనుక ఖైదీ కంటే ఘోరం.

ఆమె కన్నీళ్ళనే ఒత్తులు చేసుకుని హృదయంలో ఆశాజ్యోతిని వెలిగించుకుంటోంది.

ఆమె హృదయం సానుభూతి కోరుకుంటోంది.

ప్రేమకై ఆరాటపడుతుంది.

అలాంటి మానసిక సంఘర్షణలో ఇంజనీరింగ్ చదివే పక్కింటి రామ్మూర్తి ఆమెకి చేరువయ్యాడు.

తనకంటే చిన్నవాడు కానీ మానసికంగా ఎంతో ఎత్తుగా గోచరించాడు.

కానీ పరిస్థితులు గమనిస్తూ తనని లైన్లోకి లాగాలని అతను ప్రయత్నిస్తున్నాడని ఆమె గమనించే పరిస్థితిలో లేదు.

పిడుగు ఉనికి రెండు మేఘాల కలయికలా ఆమె జీవితాకాశంలో నిజంగానే పిడుగు పడింది. మెరుపు మెరిసింది.

రామ్మూర్తి ఒలకపోసే సానుభూతి, అనునయవాక్యాలు ఆమె చుట్టూ మరో వలయం ఏర్పడుతోందని, ఇద్దరూ పరస్పరం ఆకర్షితులవుతున్న విషయం గమనించేసరికి అప్పటికే ఆలస్యమైపోయింది.

తనెన్నుడూ హద్దు మీరలేదు. తనలో జీర్ణించుకుపోయిన సాంప్రదాయం తనను వెనక్కిపట్టి లాగుతున్నా ఎందుకో అతని విషయంలో గాయత్రి గుండెల్లో ఆసక్తి అంచెలంచెలుగా పెరుగుతోంది.

అతనంటే ఏదో అనూహ్యమైన విశ్వాసం.

రోజుకు ఒక్కసారైనా అతన్తో మాట్లాడాలనే ఆరాటం కల్గుతోంది.

''ప్లెటోనిక్ లవ్'' అంటే ఇదేనా!?

భర్త చెంత చెందని మనశ్శాంతి అతని దగ్గర లభ్యమౌతోంది.

ఒంటరిగా వున్నప్పుడు చాటుగా తలను దిండులో చేర్చి ఏడ్చేది. తన బాధని ఇముడ్చుకున్నట్లు దిండు ఎన్నోసార్లు తడిసి ముద్దయ్యేది.

''కాలేనా వరణాత్యయాత్ పరిణతేయత్
స్నేహసారేస్థితం....'' అంటారే! ఏదీ?

కాలం గడిచిన కొలదీ భార్యాభర్తల మధ్య సంబంధం స్నేహాత్మకంగా పరిణమిస్తుందం టారే? మరేదీ?? తన కంతటి భాగ్యమా?

ఆలోచిస్తుంటే రామ్మూర్తి వచ్చాడు.

''నిన్ను చూడకుండా వేనుండలేకపోతున్నాను. నువ్వు కనిపించని రోజు నాకు ముళ్లమీదే వున్నట్లు వుంటుంది.'' అని రామ్మూర్తి అంటూంటే

''నేస్తమా! నా పరిస్థితి అలాగేవుంది...'' అని చెప్పాలనుకుంది.

గొంతులోంచి మాటలు పెగలడంలేదు. స్వరపేటికకు తాళం పడినట్లుంది.


గాయత్రి మౌనంగా తలొంచుకుంది.

సరిగ్గా— అప్పుడే సీతాపతి వచ్చి వాళ్ళిద్దరినీ గమనిస్తున్నాడు.

రామ్మూర్తిలో మార్పు వచ్చేసింది.

అమాయకంగా కనబడుతున్న గాయత్రి అతన్ని మరింత వెర్రివానిగా చేస్తూ మత్తెక్కించసాగింది.

''హం చ్ గా గాయత్రి చెయ్యిపట్టి ఒక్క



ఉదుటున దగ్గరకు లాక్కున్నాడు."

ఈ హఠాత్ పరిణామానికి ఆమె మత్తులోనుంచీ మేల్కొన్నట్లు తుళ్ళిపడింది.

"ఛీ వదులు" అంది— తన నడుం చుట్టూ బిగిసిన అతని చేతుల్ని తప్పిస్తూ.

తన నిస్సహాయత, నిస్పృహ, మానసిక ఆందోళన, అలజడి అన్నింటినీ ఆసరాగా తీసుకుని హద్దుమీరటానికి ప్రయత్నిస్తున్నాడు రామ్మూర్తి.

గాయత్రి వెన్నులో ఓ చిన్న షాక్ ఉద్భవించింది.

మండుటెండల్లో వాడిపోయిన మల్లెపువ్వులాంటి జీవితం తనది.

"మోడువారిన నీ జీవితం చిగురింపజేస్తాను. అదీ నీకు ఇష్టమైతేనే!"

రామ్మూర్తి ఆమెని మరింత దగ్గరకు లాక్కుని మెడపైన తన పెదవులను తగిలించాడు.

ఇప్పుడు జరిగేదేమిటి? ఏ విషయంలోనైతే అనుమానిస్తూ తనని చిత్రహింసలు పెడ్తున్న భర్తకి ఇప్పుడీ పరిస్థితిలో తనే సాక్షిగా నిలబడుతోంది.

గాయత్రి రామ్మూర్తిని దూరంగా నెట్టేసింది.

"రామ్మూర్తీ! మర్యాదగా ఇక్కడ్నుంచి వెళ్లిపో... వెళ్లూ..."

అమాయకంగా కనిపించే ఆమె ముఖంలో "కాళీ" రూపం సాక్షాత్కరించింది.

సీతాపతి రియలైజ్ అయ్యాడు.

మౌనంగా ఇంట్లోకి అడుగెట్టాడు.

అతని ముఖంలో ఏ భావంలేదు.

"చూడండీ! మంచివాడనుకున్నా... ఈ దుర్మార్గుడు నేనొంటరిదాన్ననీ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు."

గాయత్రి భర్తను వాటేసుకుంది.

రామ్మూర్తి మౌనంగా బయటకు వెళ్లిపోయాడు.

నిశ్శబ్దం... భయంకరమైన నిశ్శబ్దం.

గాయత్రి బెదిరిపోయింది.

"ఏమండీ! నేనిప్పుడేమీ తప్పు చేయలే



## రివర్స్

రవిని ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు సుందరం. పండగ పదిరోజులుండగా ఎక్కడికి ప్రయాణం"

"మా మావ అందర్లాంటివాడు కాదురా బాబూ... నన్ను పిలవాల్సింది పోయి పండక్కి అతనే కుటుంబ సమేతంగా నామీద వాలిపోతాడు. గండం గడవడానికి మా ఊరు కెళ్తున్నా"

"..."

—పోలిశెట్టి రఘు (వడ్లమూరు)

దండి. నా మాటనమ్మండి.''

సీతాపతి మౌనం వహించాడు. అతనిలోని సైకోసిస్ మంచులా కరిగిపోతూ మండు టెండల్లో వాడిపోయిన మల్లెపూవులాంటి గాయత్రిని తడిపేస్తోంది.

అతని మనసు మరో విధంగా ఆలోచిస్తోంది.

ఇంతకాలం తనేం చేసాడు? తనూ ఒక మనిషేనా? కాదు. తనొక మానసిక రోగి. తనకు తారసపడినవాళ్లు వక్రబుద్ధిగలవాళ్లని గ్రహించి ప్రపంచంలోని మహిళలందరూ అలాంటివాళ్లేనని నిర్ణయానికి వచ్చిన నేరో మైండ్ తనది.

అనుమానపు కంటి శుక్లాలతో గుడ్డివాడైపోయాడు తను. గాయత్రి లాంటి ఇల్లాలిని మనోవేదనకి గురిచేసి సంసారాన్ని ఎడారికాచిన వెన్నెల్లా చేసుకున్నాడు.

''ఏమండీ! నన్ను నమ్మండి.''

గుండె రగులుతూ పగిలే ఆవేదన ఆమె గొంతులో నుంచి తొంగిచూస్తోంది.

''గాయత్రీ! నువ్వే నన్ను క్షమించాలి. నేనే పశువులా ప్రవర్తించాను. నీ మంచితనం, నీ సౌశీల్యం, నీ ఓర్పు, నీ సహనం నన్ను మళ్లీ మనిషిగా మార్చేశాయి. నిజం.''

అతని కళ్ళల్లోంచి కన్నీళ్లు కారటానికి సిద్ధంగా వున్నాయి.

గాయత్రి మనసులో నవ చైతన్యం ఉద్భవించింది.

అతన్ని జాజిమల్లె తీగలా గాఢంగా హత్తుకొనిపోయింది.

ఆ రాత్రి— వాళ్ళిద్దరికీ శోభనం రాత్రిలా మారిపోయింది.

మధురమైన ఆ ఆనంద సమయంలో అపోహలూ, అనుమానాలూ అన్నీ మంచు తెరల్లా కరిగిపోయి అద్వైత భావం వాళ్లిద్దరి హృదయాలలో ఆనందజ్యోతులు వెలిగించింది.

*



## ఏనుగు కూడా...?

మన రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమం ఎంతో తీవ్రంగా ఉంది! అయితే మనుషులే కాదు—జంతువులు కూడా సారా తాగుతున్నట్టు ఈమధ్య జరిగిన ఓ సంఘటన తెలియజేస్తోంది! జంషెడ్‌పూర్‌కు సమీపంలోని 'ముసాబోని'లో ఓ ఏనుగు ఉన్నట్టుండి వెర్రిగా ప్రవర్తించి ముగ్గుర్ని చంపేసిందట! అనుమానం వచ్చి డాక్టర్లు ఏనుగు రక్తపరీక్షచేసారట! ఆ పరీక్షలో ఏనుగు మత్తుగా సారా తాగేసినట్టు తెలిపిందట! అదండీ సంగతి!!

—జూపిటర్